


ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్

రామగిరి, నవంబర్ 1: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిట్ అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి తెలంగాణ సూచనల మేరకు 'ఎస్‌వీఈఈపీ-ఎలక్ట్రోరల్' ఓటు హక్కు-వినియోగంపై జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ఈనెల 30న నిర్వహించే ఎన్నికల్లో విద్యార్థులు తమ ఓటును వేసి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. జెడ్పీ సీఈవో ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి మాట్లాడి విద్యార్థులకు ఓటుహక్కుపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ అధ్యాపకులు మారం వెంకటరమణరెడ్డి, డీఎల్‌పీవో లక్ష్మీనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాత్

మాడ్గులపల్లి: మండలంలోని అభంగాపురం, గజలాపురం, గారకుంటపాలెం, చెరువుపల్లి, కుక్కడం గ్రామాల్లో రూరల్ సీఐ సత్యానారాయణ ఆధ్వర్యంలో బుధవారం సీఆర్‌పీఎఫ్ బలగాలు పోలీస్ కవాత్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గులాబీ శ్రేణుల ప్రచారం హోరెత్తాలి

- మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలి
- సీఎం సభను విజయవంతం చేసిన వారికి కృజ్ఞతలు
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 1: పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని గులాబీ శ్రేణులు హోరెత్తించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను గడపగడపకూ వెళ్లి వివరించాలన్నారు. తెల్లకార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి కేసీఆర్ బీమా పథకం ద్వారా రూ.5లక్షల బీమా ఇవ్వనున్నామని, అర్హులైన పేద మహిళలకు జీవన భృతి అందించేందుకు 'సౌభాగ్య లక్ష్మీ' ద్వారా రూ.3వేలను అందిస్తున్నట్లు ప్రచారం చేయాలన్నారు. రూ.400కే వంట గ్యాస్, 'అన్నపూర్ణ' ద్వారా అందరికీ సన్నబియ్యం, రైతుబంధు రూ.16వేలు, ఆసరా పెన్షన్ రూ.5వేలు, దివ్యాంగులకు రూ.6వేలు వంటి అంశాలను ప్రచారం చేయాలని గులాబీ శ్రేణులు సూచించారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేసి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఆయా వార్డుల్లో మహిళల కోలాటం, డప్పు కళా బృందాలతో వీధులన్నీ మార్మోగేలా అందరూ కృషి చేయాలన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున జనం తరలిరావడానికి కృషిచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యడవల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, అనుబంధసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

రామగిరి, నవంబర్ 1: ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ సైబర్ క్రైం డీఎస్పీ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవాం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, సైబర్ క్రైమ్ సీఐ నాగార్జున, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- నియోజకవర్గాల వారీగా ఆర్వో కార్యాలయాల ఏర్పాటు
- ఎక్కడికక్కడే నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం
- తర్జనభర్జనల్లో కాంగ్రెస్, బీజేపీ, ఇతర విపక్షాలు

నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు చకచకా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ అధికారులకు శిక్షణ, ఎన్నికల ప్రత్యేక టీంల నియామకం ఇలా అన్ని రకాల చర్యలు చేపట్టింది. నియోజకవర్గాల వారీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం, కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడో పూర్తి చేసింది. జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాల వారీగా పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఇక ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ప్రక్రికు సర్వం సిద్ధమైంది. శుక్రవారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మొదలుకానుంది. మధ్యలో ఈ నెల5వ తేదీన ఆదివారం మినహా మిగతా రోజుల్లో 10వ తేదీ వరకు స్వీకరణ కొనసాగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నల్లగొండ నియోజకవర్గానికి సంబంధించి నల్లగొండ ఆర్డీఓ కార్యాలయం, మునుగోడుకు సంబంధించి చండూరులోని ఆర్డీఓ కార్యాలయంలో దేవరకొండకు సంబంధించి అక్కడి ఆర్డీఓ కార్యాలయం, నాగార్జునసాగర్ కు సంబంధించి నిడమనూర్ తాసీల్దార్ కార్యాలయంలో, మిర్యాలగూడకు సంబంధించి స్థానిక ఆర్డీఓ కార్యాలయం, నకిరేకల్‌కు సంబంధించి తాసీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించనున్నారు. సూర్యాపేటలో ఆర్డీఓ కార్యాలయం, తుంగతుర్తిలో తాసీల్దార్ కార్యాలయంలో, కోదాడలో ర్డీఓ కార్యాలయంలో, హుజూర్‌నగర్‌కు సంబందించి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేశారు. భువనగిరిలో ఆర్డీఓ కార్యాలయంలో, ఆలేరుకు సంబంధించి తాసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. ఆయా నియోజవర్గాల వారీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయాల్సి ఉంటుంది.

### సీసీ కెమెరాల నిఘాలో..

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల్లో నిక్షిప్తం కానుంది. ఇందుకోసం ఇప్పటికే ఆర్వో కార్యాలయాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్వో కార్యాలయంలో అకౌంటింగ్ టీం, వీవీటీ టీం, సీ విజిల్, హెల్ప్‌డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశారు. నామినేషన్ల వివరాలను ఎప్పటికప్పుడు ఎన్‌కోర్ అనే ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసేలా ఆదేశాలిచ్చారు. నామినేషన్ పత్రాలతో పాటు అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్లు, కేసుల పూర్వపరాలు, ఆస్తుల వివరాలను కూడా ఇందులో పొందుపర్చనున్నారు. ఇక నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు తహ వాహనాలను, తమ అనుచరులను ఆర్వో కార్యాలయానికి వంద మీటర్ల దూరంలోనే వదిలేసి రావాల్సి ఉంటుంది. ఇక నామినేషన్ దాఖలు చేసే వ్యక్తితో పాటు మరో నలుగురికి ఆర్వో కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. నల్లగొండ జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు.

### బీఆర్‌ఎస్ దూకుడు.. తర్జనభర్జనల్లో విపక్షం

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తనదైన శైలిలో దూకుడు ప్రదర్శిస్తుండగా విపక్షాలు అపసోపాలు పడుతున్నాయి. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆగస్టు 21వ తేదీనే అభ్యర్థులను ఖరారు చేశారు. ఉమ్మడి జిల్లాలో సిట్టింగ్‌లనే గెలుపు గుర్రాలుగా భావిస్తూ అభ్యర్థులుగా ప్రకటించారు. ఆ వెంటనే బీ-ఫారాలు సైతం అందజేశారు. దీంతో బీఆర్‌ఎస్ ప్రచారంలో దూసుకుపోతుంది. సీఎం కేసీఆర్ కూడా ఇప్పటికే ఎనిమిది నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొని పార్టీలో సమరోత్సాహాన్ని నింపారు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్, బీజేపీలతో పాటు ఇతర పక్షాలు సైతం నేటికీ అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేయలేక కొట్టుమిట్టాడుతున్నాయి. కాంగ్రెస్‌లో నేతల మధ్య ఆధిపత్య పోరుతో ఇంకా సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో అభ్యర్థులను తేల్చలేకపోతుంది. బీజేపీకి బలమైన అభ్యర్థులు లేక మెజార్టీ నియోజకవర్గాల్లో వెతుకులాటలో ఉంది. కానీ రేపటి నుంచి నామినేషన్ల ఘట్టం మొదలుకానుండడంతో ఒకటిరెండు రోజుల్లో తమ అభ్యర్థులను ఫైనల్ చేయక తప్పదు.

## నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన

చండూరు, నవంబర్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నుంచి అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. బుధవారం ఎస్పీ అపూర్వరావు తాసీల్దార్ కార్యాలయానికి సందర్శించి ఏర్పా ట్లను ఆమె పరిశీలించారు. బారికేడ్ల ఏర్పాటు, ఇతర సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో దామోదర్‌రావు, తాసీల్దార్ రవీందర్‌రెడ్డి, డీటీ దీపక్, పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చండూరులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ అపూర్వరావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**PLOT FOR SALE**
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**BUSINESS OFFER**
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |